


బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు 8లో..
ఘనంగా కుంకుమ పూజలు, అన్నదానాలు 8లో..



గంగారంలో కుటుంబ సభ్యుల నిర్ధారణలో భాగంగా వారితో సెల్ఫీ దిగుతున్న డీఏవో ఆదిరెడ్డి

శరవేగంగా దరఖాస్తుల పరిశీలన

- రుణ మాఫీ కోసం 17 వేలకు పైగా దరఖాస్తులు
- ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల నిర్ధారణ
- ఈ నెలాఖరులో నాలుగో విడత అమలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రాష్ట్రంలో రెండు లక్షల వరకు ఇప్పటివరకు రుణ మాఫీ కాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించిన వ్యవసాయ శాఖాధికారులు వాటిని వేగంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు 17 వేల వరకు దరఖాస్తులు రాగా, అందులో 78 శాతానికి పైగా పరిశీలించి ప్రభుత్వం అందించిన యాప్‌ల్లో వివరాలను నమోదు చేస్తున్నారు. ఈనెలాఖరుకల్లా నాల్గవ విడత రుణ మాఫీ డబ్బులను రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసే అవకాశాలున్నాయి. జిల్లాలో 2 లక్షల రూపాయల వరకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు జిల్లాలో మూడు విడతల్లో కలిపి మొత్తం 51,393 మంది రైతులకు 375 కోట్ల 58 లక్షల 4 వేల 931 రూపాయలు రైతుల ఖాతాల్లో మాఫీ సొమ్మును జమ చేశారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు 29,724 మంది రైతు లకు 149 కోట్ల 42 లక్షల 22 వేల 297 రూపాయలు మాఫీ కాగా, రెండో విడతలో లక్షన్నర వరకు 13,401 మంది రైతులకు 124 కోట్ల 40 లక్షల 76 వేల 460 రూపా యలు, మూడో విడతలో రెండు లక్షల వరకు 8,268 మంది రైతులకు 101కోట్ల 75 లక్షల 6వేల 174 రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేశారు. 2 లక్షలకు పైగా రుణాలు పొందిన వారికి తర్వాత జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రుణ మాఫీకి అర్హత ఉండి మాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాల యాలు, బ్యాంకుల చుట్టూ తిరిగారు. ఆధార్ వివరాలు సరిగా లేక పోవడం, రేషన్ కార్డులు లేని వారికి, వివిధ రకాల తప్పులు ఉన్న వారికి రుణాలు మాఫీ కాలేదని గుర్తించిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకుంటే వాటిని సవరించి రుణ మాఫీ చేస్తామని మంత్రుల నుంచి సీఎం వరకు ప్రకటించారు. గతనెల 20వ తేదీ నుంచి కలెక్టర్ కార్యాలయంలోని హెల్ప్ లైన్ సెంటర్‌లో మండల వ్యవసాయ శాఖాధికారి కార్యాలయాల్లో, రైతు వేదికల్లో రైతుల నుంచి వ్యవసాయ శాఖాధికారులు, విస్తీర్ణాధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

రేషన్ కార్డులు లేని రైతులు 12,187 మంది

అన్ని అర్హతలు ఉండి వివిధ కారణాల వల్ల రుణ మాఫీ కానీ వాళ్లు జిల్లాలో 17వేల మంది వరకు రైతులు ఉండవచ్చని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. సుమారు 17 వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 12,187 మంది రైతులు రేషన్ కార్డులు లేని వాళ్లు కావడం గమనార్హం. అంతర్గాం మండలంలో 395 మంది, ధర్మారం మండలంలో 1302 మంది, ఎలిగేడు మండలంలో 952 మంది, జూలపల్లి మండలంలో 791 మంది, కమాన్‌పూర్ మండలంలో 409 మంది, మంథని మండలంలో 1535 మంది, ముత్తారం మండలంలో 523 మంది, ఓదెల మండలంలో 1096 మంది, పాలకుర్తి మండలంలో 382 మంది, పెద్దపల్లి మండలంలో 1580 మంది, రామగిరి మండలంలో 553 మంది, రామగుండం మండలంలో 148 మంది, కాల్వశ్రీరాంపూర్ మండలంలో 1121 మంది, సుల్తానాబాద్ మండలంలో 1400 మంది రైతులు ఉన్నారు. ఇప్పటి వరకు 9,298 దరఖాస్తులను వ్యవసాయ శాఖాధికారులు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇంటింటికి వెళ్లి నిర్ధారించుకున్న వివరాలను, వారితో దిగిన సెల్ఫీ ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. అలాగే 2,058 మంది రైతులకు సంబంధించి బ్యాంకుల్లో ఆధార్ నంబర్లు, పేరు, ఇంటి పేరు, గ్రామం పేరు, స్పెల్లింగ్ మిస్టేక్, తదితర తప్పులు దొర్లిన కారణంగా ఆ రైతుల ఖాతాల్లో రుణ మాఫీ సొమ్ము జమ కాలేదు. వీటిని బ్యాంకుల్లో సవరించి తిరిగి ప్రభుత్వానికి పంపించారు. ఇండియన్ బ్యాంకు తప్పిదం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆ బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన వారికి రుణ మాఫీ కాలేదు. అలాంటి వాళ్లు జిల్లాలో 3066 మంది రైతులు ఉన్నారని జిల్లా వ్యవసాయ శాఖాధికారి దోమ ఆదిరెడ్డి పేర్కొన్నారు. తప్పులను సవరించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు వివరాలు సమర్పిస్తున్నారు. 2 లక్షల రూపాయల రుణాలు తీసుకున్న వారితో పాటు, తప్పుల వల్ల రుణ మాఫీ కానీ రైతులకు నాల్గవ విడతలో కొంత మంది రైతుల ఖాతాల్లో ఈనెలాఖరు వరకు డబ్బులు జమయ్యే అవకాశాలున్నాయి. మిగతా వారికి విడతల వారీగా అక్టోబర్ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయవచ్చని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

28న పంచాయతీ ఓటర్ల తుది జాబితా

పెద్దపల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాను శుక్రవారం విడుదల చేశారు. అసెంబ్లీ ఓటర్ల జాబితాను అనుసరించి ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాలను జిల్లాలోని 269 పంచాయతీల్లో ప్రదర్శించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాలపై ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నామని తెలిపారు. వాటిని 26వ తేదీ వరకు పరిష్కరించి, 28వ తేదీన అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నామని తెలిపారు. ఈ నెల 18న జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో పెద్దపల్లి కలెక్టరేట్‌లో సమావేశం ఉంటుందని, 19న మండల స్థాయిలో ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్ట్రేషన్లు జరుగుతున్న తీరు గురించి పెద్దపల్లి, రామగుండం సబ్ రిజిస్ట్రార్లు బి కుమార్, తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక సంఖ్యలో ప్రజలు వేచి చూడకుండా రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13 : విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ అవకతవకల ఆరోపణలపై అదనపు కలెక్టర్ సీరియస్

కోల్‌సిటీ, సెప్టెంబరు 13: రామగుండం నగరపాలక సంస్థలోని వాహనాలకు డీజిల్, పెట్రోల్ వినియోగంలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలపై అరుణశ్రీ సీరియస్ అయ్యారు. పారిశుధ్య విభాగంలోని వాహనాలకు డీజిల్, పెట్రోల్ పోయించే బాధ్యుడిగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కార్మికులను వేధిస్తున్నాడని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు అతన్ని తొలగిస్తున్నట్టు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన స్థానంలో జూనియర్‌అసిస్టెంట్ ఓ శంకర్‌కు బాధ్యతలు ఇస్తూ ఉత్తరులు వెలువడ్డాయి. కిరణ్‌కు వ్యాపార, వాణిజ్య సంస్థలు, కార్యాలయాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ పన్ను వసూళ్ల బాధ్యతలు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార పదార్థాల విక్రయాలపై నాణ్యత తనిఖీల బాధ్యతలు అప్పగించారు.

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు 13 : సీతారాం ఏచూరి మరణం తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాలలో మాజీ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా నాయకులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సీపెల్లి రవీందర్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లెల్ల ప్రశాంత్‌లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు, ప్రగతిశీల ఉద్యమానికి, దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజకుమార్ , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, జోష్న, ఫాతిమా, ప్రవళిక, సారిక, తదితర విద్యార్థినిలు పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్ : సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కార్మిక వర్గ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందడం పట్ల శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సంతాపం తెలియజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి సాగర్, బి శంకర్, మద్దెల రాజయ్య, కాంపెల్లి దేవమ్మ, కుక్క లక్ష్మి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : కమ్యూనిస్టు దిగ్గజం, కార్మికవర్గ నాయకుడు కామ్రేడ్ సీతారాం చిత్రపటానికి సీఐటీయూ సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని గొల్లపల్లి గోడౌన్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ కన్వీనర్ తాండ్ర అంజయ్య, నాయకులు మాతంగి రాజమల్లు, పోగుల తిరుపతి, నౌండ్ల బ్రహ్మాచారి, తిరుపతిరెడ్డి, సాదిక్, రఫీక్, కిరణ్, వీరస్వామి, వాజిద్ బేగ్, రాజేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయండి

- ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ వినతి

గోదావరిఖని, సెప్టెంబరు 13: సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌కు అనుబంధంగా రామగుండంలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి పలు సమస్యలపై విన్నవించారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించాలని, రామగుండాన్ని హెల్త్ యూనివర్సిటీగా చేయాలని, ఫిజియో థెరపీ కాలేజీ, క్యాత్‌ల్యాబ్, గుండె వ్యాధుల నిపుణులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రామగుండం కాలుష్య కోరల్లో చిక్కుకుందని, ఇక్కడి ప్రజలు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అనారోగ్యంపాలవుతున్నారని, మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న జీజీహెచ్ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సౌకర్యాలు కల్పించి హెల్త్ హబ్‌గా మార్చాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

రామగుండంలో మూతపడే దిశకు చేరుకున్న 62.5మెగావాట్ల బీ థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు ప్లాంట్‌ను సందర్శించి ఆ స్థానంలో 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను నెలకొల్పాలని కోరడంతో ముఖ్యమంత్రి చొరవ చూపి అన్నీ వనరులున్న రామగుండంలో పవర్‌ప్లాంట్‌కు శ్రీకారం చుట్టినందుకు ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బంజరు దొడ్లకు పశువుల తరలింపు

కోల్‌సిటీ, సెప్టెంబరు 13: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై తిరుగుతున్న పశువులను బంజరు దొడ్లకు తరలిస్తున్నట్టు కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్లపై ఆవులు, ఎద్దులు పెద్దసంఖ్యలో తిరగడం వల్ల వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. బంజరు దొడ్లకు తరలించి పశువులకు సంబంధించిన యజమానులు కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని, జరిమానా చెల్లించి వాటిని రోడ్లపై వదలమని వ్రాతపూర్వకంగా హామి పత్రం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల గడువు ఇస్తామని, గడువు తీరిన తరువాత పశువులను ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలిస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

ఓటర్ల గుర్తింపు కోసమే ముసాయిదా ప్రకటన

- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13 : రానున్న గ్రామ పంచాయతీ , ఎంపీటీసీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించేందుకు నిజమైన ఓటర్లను గుర్తించేందుకు ముసాయిదాను ప్రకటించినట్లు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దబొంకూరులో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించారు. ఈసందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామాల్లోని ఓటర్లను గుర్తించేందుకు గ్రామ పంచాయతీ వద్ద ముసాయిదాను అతికించినట్లు దీనిని గ్రామ ప్రజలు పరిశీలించాలని కోరారు. దీంతో మృతుల ఓటర్లు, నాన్ లోకల్ ఓటర్లు గుర్తింపు అవుతారని తెలిపారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట ఎంపీవో ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి పుట్ట శ్రీనివాస్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. కాగా, మండలంలోని రాఘవపూర్-మంథని వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. వారి వెంట డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎంపీవో ఫయాజ్ పంచాయతి కార్యదర్శి రవిల ఉన్నారు.



నిమజ్జనం పాయింట్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్

పెద్దపల్లికల్చరల్, సెప్టెంబరు 13 : జిల్లాలో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తిచేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు అదనపు కలెక్టర్ మంథనిలోని నిమజ్జనం పాయింట్లను సందర్శించి వినాయక నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడిపై కత్తితో దాడి అమానుషం

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రసాదరావు

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 13: జిల్లా కేంద్రంలో డాక్టర్ కొక్కుల రాజేష్‌పై మొహమ్మద్ ఖదీర్ అనే వ్యక్తి కత్తితో దాడికి పాల్పడటం అమానుషమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దాడిని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సేవలను నిలిపివేసి జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ కమాన్ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారిపై మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ భయపడుతూ రోగులకు వైద్యం అందించే దీనస్థితిలో ఉన్నామన్నారు. వైద్యుడు రాజేష్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డ అమానవీయ సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాము కావాలని నిర్లక్ష్య వైఖరితో వైద్యం చేయమని, వైద్యుడి నిర్లక్ష్యం లేదని, ఖదీర్-రేష్మా దంపతుల కూతురు నబియా అనారోగ్యానికి గురై మృతిచెందిందని, డాక్టర్ నిర్లక్షంతో జరిగిన ఘటన కాదన్నారు. వైద్యుల తప్పిదంతో ఘటనలు జరిగితే చట్టప్రకారం శిక్షపడేలా వ్యవహరించాలి తప్ప, దాడులు చేయడం సరికాదన్నారు. వైద్యులపై ఇటువంటి దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఆసుపత్రి డాక్టర్లు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్లు వెంకటేశ్వర్‌రావు, రేగళ్ళ రమాకాంత్, ప్రణీత్, స్వరూప్, కిరణ్‌గౌడ్, దండె రాజు, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

● **ఖదీర్‌పై కేసు నమోదు**

నడిరోడ్డుపై కత్తితో వైద్యుడిపై దాడికి పాల్పడ్డ మొహమ్మద్ ఖదీర్‌పై కేసు నమోదు చేసినట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. హత్యాయత్నం, దాడి, ఫర్నీచర్ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై వివరించారు. ఖదీర్‌ను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. అలాగే డాక్టర్ కొక్కుల రాజేష్‌పై నిర్లక్ష్యంగా వైద్యం చేశాడని కేసు నమోదు చేసినట్లు, పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు

ఖనిలో వైద్య సేవలు బంద్

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 13: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పిల్లల వైద్యునిపై దాడిని నిరసిస్తూ శుక్రవారం గోదావరిఖనిలో ఆసుపత్రులను మూసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు దామెర అనీల్‌కుమార్ క్యాన శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని, జిల్లా కేంద్రంలో పిల్లల వైద్యుడు రాజేష్‌ను రోడ్డుపై పరుగెత్తించి కత్తులతో దాడి చేయడం సరైంది కాదని, ప్రభుత్వం వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల బంద్‌తో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

'వైద్యుడిపై దాడి చేయడం సరికాదు'

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 13: పిల్లల డాక్టర్‌పై గురువారం ఖదీర్ అనేవ్యక్తి దాడి చేయడం సరికాదని, పోలీసులు చట్టాల ద్వారా తేల్చుకోవాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సిద్ధార్థ హాస్పిటల్‌లో చిన్నారి మరణించడం బాధాకరమైన విషయం అయినప్పటికీ డాక్టర్లు నిర్లక్ష్యం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్‌పై దాడి పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందన్నారు. జిల్లా మాజీ అధికార ప్రతినిధులు అక్కేపల్లి క్రాంతి కుమార్, పర్శ సమ్మయ్య శ్రీనివాసరావు మోర మనోహర్ రమేష్ పెండ్యాల కుమార్ మెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నందిమేడారంలో హెలీప్యాడ్ స్థలం పరిశీలన

ధర్మారం, సెప్టెంబరు 13: ధర్మారం మండలంలో శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు పర్యటించే గ్రామాలను శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని నందిమేడారంలోగల పంప్‌హౌస్ వద్దగల హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. నందిమేడారం, కటికెనపల్లి గ్రామాల్లో 33/11కెవి సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపన చేసే స్థలాలను, మార్కెట్ యార్డులో బహిరంగ సభా స్థలాన్ని వారు పరిశీలించారు. వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీ కృష్ణ, సంబంధిత అధికారులు ఉన్నారు.

పెద్దపల్లిటౌన్ : డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి జెండా చౌరస్తాలో భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చించారు. డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు చర్యలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐలు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలంలోని రంగాపూర్, రాఘవపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వస్తున్న దృష్ట్యా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవపూర్ సబ్ స్టేషన్‌లో పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం, రంగాపూర్‌లో రూ.1.70 కోట్లతో 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వస్తున్న ప్రదేశాలను పరిశీలించారు. వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ, ప్రభుత్వ విప్

జూలపల్లి : మండలంలోని కాచాపూర్ గ్రామానికి శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రానున్న సందర్భంగా అధికారులు ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. గ్రామశివారులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న 132కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనుండగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జూలపల్లి ఎస్ఐ శ్రీధర్ సమక్షంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యుత్‌శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం

- స్కూల్ పిల్లలకు గాయాలు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్ శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద పెద్దపల్లి వైపు నుంచి కరీంనగర్‌కు వస్తున్న బస్సు, లారీలు ఒకదానికి ఒకటి ఢీకొట్టగా ఆ వెనుకనే వస్తున్న ఆటో ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం రాజీవ్‌రహదారి ఫ్లైఓవర్ వద్ద మొదట లారీని డ్రైవర్ హఠాత్తుగా ఎడమవైపు తిప్పగా ఆ వెనుక ఉన్న బస్సు కూడా ఎడమ వైపు మలుపు తీసుకుంటుండగా వెనుకవస్తున్న ఆటోకు బలంగా తగిలింది. దీంతో ఆటోలో ఉన్న ప్రైవేట్ స్కూల్ ఆరుగురు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు కొందరికి కూడా స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. రోడ్డుపై మూడు వాహనాలు ఢీకొట్టి నిలిచిపోవటంతో కిలోమీటర్ దూరం వరకు వాహనాలు అరగంట వరకు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రాకపోకలను క్రమబద్ధీకరించారు.



రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు(ఇన్‌సెట్‌లో ధ్వంసమైన ఆటో)

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

రామడుగు, సెప్టెంబరు 13: మండలంలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గోపాల్‌రావుపేట గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి దండవేణి రామ్‌తేజ్, వెలిశాల గ్రామంలోని సరస్వతి హైస్కూల్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి ముచ్చే చరణ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 14న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు అన్నదానం రాధాకృష్ణ, ఉప్పు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మునిందర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ పోటీలకు..

మానకొండూర్, సెప్టెంబరు 13: రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని వెల్ది ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల విభాగంలో తనుజ, లాస్య, హాసిని, సహస్ర, తనసి, సమీర, బాలుర విభాగంలో రాంచరణ్, సాయిచరణ్, రుత్విక్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, పీఈటీ ఎండీ యూనిష్‌పాషాతెలిపారు. వీరి ఎంపికపై ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌టీపీసీలో ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తా

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

జ్యోతినగర్, సెప్టెంబరు 13: రామగుండం తహసీల్దార్ కార్యాలయం సమీప రాజీవ్ రహదారిపై శుక్రవారం ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తాపడింది. హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలిస్తున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తాకొట్టింది. అయితే ట్యాంకర్‌లోని గ్యాస్ లీక్ కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అత్యంత జాగ్రత్తగా జేసీబీతో ట్యాంకర్‌ను పైకి లేపారు. ఎలాంటి అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కృషి చేయడంతో ప్రమాదం తప్పింది.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్‌లోని మార్కెట్ ఏరియాలో శుక్రవారం ఉదయం దోనపాటి అనుష అనే మహిళ తన పర్సు పోగొట్టుకోగా ఆ పర్సు తోటపల్లికి చెందిన సంతోష్ అనే వ్యక్తికి దొరికింది. సంతోష్ నిజాయితీగా ఆ పర్సును కరీంనగర్ ఒకటో టౌన్ పోలీసులకు అప్పగించాడు. పోలీసులు పర్సులో ఉన్న ఆధార్ కార్డుతో అనుషకు సమాచారం అందించారు. అనూష భర్త రమణారెడ్డిని టౌనుకు పిలిచి పర్సును అప్పగించారు. పర్సులో 1,500 రూపాయలతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

కొండగట్టులో తలనీలాల టెండర్లు మళ్లీ వాయిదా



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టెండర్‌దారులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరి ధిలో తలానీలా పోగు చేసుకునేందుకు గాను అధికారులు హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యలయంలో ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించగా మళ్లీ వాయిదా పడింది. ఇప్పటికే రెండు సార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం రాకపోవడంతో వేలం వాయిదా వేసిన అధికారులు మూ డో సారి శుక్రవారం నిర్వహించారు. ఇందులో పది మంది టెండర్ దారు లు పాల్గొన్నారు. అయినప్పటికీ సరైన పాట రానందున వేలం వాయిదా వేస్తున్నట్లు ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏడాది కాలపరిమితికి గాను మొదటి సారి నిర్వహించిన వేలంలో రూ.కోటి 62లక్షల 1116 హెచ్చు పాట రాగ ఈ సారి అక్కడి నుంచే వేలం ప్రారంభించారు. అయినప్పటికీ రూ1.68కోట్లు మాత్రమే పలికింది. దీంతో వాయిదా వేసిన అధికారులు మళ్లీ ఈ నెల 30న టెండర్లు నిర్వహిస్తామని ప్రక టించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవే క్షకులు చంద్ర శేఖర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. టెండర్‌దారులు కుమ్మక్కు అవడంతోనే వేలం పెరగడం లేదని తెలుస్తోంది.

ఎన్నో వెతలు.. కథలుగా అక్షర రూపం

» కరీంనగర్ కథల సంకలనం

» నేడు రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరణ

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కథా రచనలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తాయి. లేదా కాసేపు యాతన మరిచి ఆహ్లాదప రిచే విధంగా మనస్సును తేలిక పరుస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి ప్రతిఘటన, రైతాంగా పోరాటాల నుంచి పుట్టిన కథలు ఇప్పటికీ చదివి స్తున్నాయి. ప్రశ్నించే తత్వాన్ని ఇస్తున్నాయి. కొంత కాలంగా కథా రచనల్లో స్తబ్ధత నెలకొందని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో 63 కథలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తొలితరం, మలితరం రచయితల నుంచి మొదలుకొని ఈ తరం యువ రచయితల వరకు అందించిన కథలను పోగు చేసి 'కరీంనగర్ కథలు' పేరుతో సంకలనాన్ని తీసుకొ చ్చారు. తెలంగాణ పరిస్థితులను అద్దంపట్టే విధంగా రాసిన కథలే కేంద్ర బిందువుగా కనిపిస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కథకులతో వెల్లడవుతున్న కథల సంపుటిని శనివారం సిరిసిల్లలోని రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరించనున్నారు. రంగినేని ఎల్లమ్మ పురస్కార కమిటీ చైర్మన్ రంగినేని మోహన్‌రావు అధ్యక్షతన జరిగే అవిష్కరణోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ అచార్య సి.మృణాళిని విశిష్ట అతిధిగా అచార్య సి. కాశీం హాజరుకానున్నారు.

- మరోసారి సాహిత్య అభిమానుల ముందుకు..

కరీంనగర్ కథలు ప్రముఖ రచయితలు జూకంటి జగన్నాథం, డాక్టర్ నలిమెల భాస్కర్, పెద్దింటి అశోక్ కుమార్, డాక్టర్ పత్తిపాక మోహన్, మద్దికుంట లక్ష్మణ్, గరిపెల్లి అశోక్ సంపాదకవర్గంలో మరోసారి సాహిత్య అభిమానుల ముందు కొచ్చాయి. కథ సంకలనాన్ని, సాహిత్యా న్ని ప్రొత్సహించి ముందుకు నడి పించే రంగినేని సుజాత మోహన్‌రావు ఎ డ్యుకేషనల్, చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ రంగినేని మోహన్‌రావు ఆర్థిక సహకారం అందించా రు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానేరు, మూలవాగు, గోదావరి తీరాల నుంచి ఎంతో మంది కవులు, కథకు లు వచ్చారు. వారి కథ లను ఎంపిక చేసి సంకలనంగా తేవడం సవాలుగానే చెప్పుకోవచ్చు. కాగా కరీంనగర్ కథల పేరుతో వచ్చిన సంపుటిలో కథలు దొరల గడీల నుంచి గ్రామాల్లో సాగిన సంఘర్షణలు, పోరాల జ్ఞాపకాలను మరోసారి పలకరిస్తున్నాయి. తొలి కథకుల్లో ఒకరైన అవునూర్ వేణుగోపాల్‌రావు, జి.రాములు, ప్రధాని పీవీ నరసింహారావు నుంచి అల్లం రాజయ్య, సాహరా, చెన్నమ నేని రాజేశ్వర్‌రావు, చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు, నలిమెల భాస్కర్, జూకంటి జగన్నా థం, సాధన, బీఎస్ రాములు, జింబో, తుమ్మేటి రఘో త్తమరెడ్డి, పెద్దింటి అశోక్‌కుమార్, డాక్టర్ విజయమో హన్‌రెడ్డి, సురమౌళి, మచ్చ ప్రభాకర్, చైతన్య ప్రకాష్, అల్లం వీరయ్య, కేవి నరేందర్, కాలువ మల్లయ్య, జయధర్ తిరుమలరావు, వెల్దండి శ్రీధర్, నూతన్, నల్ల అదిరెడ్డి, మిత్ర, చెన్న మనేని హనుమంతరావు, ఆడెపు లక్ష్మణ్, ఇలా అనేక మంది కథల ను పొందుపరిచారు.



కరీంనగర్ కథల సంపుటి

ఏజెన్సీకి కొండగట్టు మాస్టర్‌ప్లాన్ తయారీ

- తీర్మానం చేసిన కమిటీ - హైదరాబాద్‌లో సభ్యుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న అధికారులు తదితరులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం మాస్టర్‌ప్లాన్ ఏజెన్సీ ద్వారా రూపొందించడానికి నిర్ణయించారు. ఇందుకు గాను అవసరమైన ఏజెన్సీ నియామకానికి మాస్టర్‌ప్లాన్ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కమిటీ సభ్యులు దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం అయ్యారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాస్టర్‌ప్లాన్ తయారీని ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయిం చగా అందుకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా చర్యలు తీసుకుంటామని ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏజెన్సీలు రూపొందించిన మాస్టర్‌ప్లాన్ పరిశీలించి అందుకు తగిన చర్యలు చేపట్టడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఎండోమెంట్ సీఈ, అడిషనల్ కమిషనర్, ఎస్ఈ, స్తపతి, ఈఈ, వేములవాడ దేవ స్థానం ఈఈ, కొండగట్టు ఈవో రామకృష్ణరావు, ప్రధానర్చకులు జతేంద్రప్రసాద్‌లతో పాటు ఆలయ అధికారులు అంజయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించాలని బహుజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మారంపెల్లి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరం లోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు రాజకీ యంగా అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవలందిస్తారని అ న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి మీసా ల ధన్‌రాజ్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, హస్తపురం రాజయ్య, అక్కపెల్లి మల్లేశం, చింతల రమేశ్, చింతల చిరంజీవి, హస్తపురం రమేశ్, గాలి అనిల్, నాగి అశోక్‌కుమార్, గుర్రాల రవీందర్, బెజ్జంకి చంద్రకాంత్ తది తరులు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

జగిత్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి శుక్రవారం ఇన్ ఫ్లో కొనసాగింది. ఎస్సారెస్పీ లోకి 28,465 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 28,465 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మధ్యాహ్న భోజనంలో నీళ్ల చారు

- కడుపు నిండా తినని విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులు ఆర్ధకాలితో అలమటించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు నీళ్ల చారు వడ్డించడంతో పిల్లలు కడుపు నిండా తినలేకపోయాడరు. ఆకలితో మధ్యాహ్నం 2.30 గంటలకు ఆకలి అవుతోందని, ఇంటికి పంపించా లంటూ సుమారు 30 మంది పిల్లలు తరగతి గదుల్లో ఏడ వడం ప్రారంభించారు. గమనించిన హెచ్‌ఎం లింబయ్య ఏడుస్తున్న విద్యార్థులను ఇంటికి పంపించారు. ఇళ్లకు చేరు కున్న పిల్లలు భోజనం చేసి తిరిగి పాఠశాలకు వచ్చారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం ని ర్వాహకులు, ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ విషయంపై హెచ్‌ఎం లింబయ్యను వివరణ కోరగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు సరి పడ పప్పు వండకపోడంతో సమస్య తలెత్తిందని పేర్కొ న్నారు. పిల్లలు ఆకలితో ఏడిస్తే వారి ఇళ్లకు పంపించామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తామని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కొత్తపల్లి మండలం రేకుర్తిలోని శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీ పంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపా రు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుప త్రిలోని మార్చ్యూరీ గదిలో భద్రపరి చామని పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించినవారు. 9494490268నంబరకు సమా చారం అందించాలని పోలీసులు కోరారు.

జాతీయ విపత్తు కింద 10వేల కోట్లు కేటాయించాలి

» గత ప్రభుత్వం తీరు వల్లే నేడు వీధుల్లోకి రాజకీయాలు » సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13: కొన్ని రోజుల క్రితం రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల వేల ఎకరాల పంట నష్టం వాటిల్లిం దని, దానికి జాతీయ విపత్తు కింద 10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభు త్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు డి మాండ్ చేశారు. శుక్రవారం మండలం లోని పెద్దబొంకూరులో సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ తండ్రి సమ్మయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు పరామార్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధినేత అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకొని రాజకీ యాలను దిగజార్చరని దీని వల్ల రాజకీయాలన్ని అసెం బ్లీలో ఉండలా.. వీధుల్లోకి వచ్చాయన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీలో సమస్య లను ప్రస్తావించాల్సింది పోయి ఏకంగా రోడ్లపైనే దమ్ముం దా.. చూసుకుందామా అంటూ అసభ్యపదజాలంతో దుర్భ షలాడుకుంటున్నారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశికరె డ్డి, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల సవా ళ్లను చూస్తే రాజకీయం అంటే ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కౌశికరెడ్డి కూడా ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరా రని, దానిని మర్చిపోవద్దన్నారు. వేరే పార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి ఇతర పార్టీలో చేరే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే అలా చేరిన వారికోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు.

వీధుల్లో సవాల్‌లు వేసుకునేకంటే కోర్టుల ద్వారా పరిష్క రించుకోవాలన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల పట్ల సీపీఐ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. నక్సలైట్ల పట్ల బిజేపి మంత్రులు అసభ్య కరంగా మాట్లాడుతున్నారని వారు కూడా భారతదేశంలో ఉన్నారని వారికి కూడా దేశభక్తి ఉందన్నారు. అలాంటి వారిని చంపేస్తామని హెచ్చరించ డం సబబు కాదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశంలో నక్సలిజాన్ని తూడ్చి ెఎడుతానని వ్యాఖ్యానించడం, ఆ స్థాయిలో ఉండి అలాగే సంభోధించడం సరైంది కాద న్నారు. దేశ హోం శాఖ మంత్రి అమిత్‌షా మార్చి 2026 వరకు దేశంలో మావోయిస్టులు అనే మాట లేకుండా చంపేస్తామని చెప్పడం హేయమైనా చర్య అని మావోయి స్టులకు కూడా దేశం పట్ల గౌరవం, భక్తి ఉందని అన్నారు. ఈ మధ్యన నడుస్తున్న హైడ్రా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మొట్టమొదటి సారిగా ఈ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ మద్ధతు పలికిందన్నారు. నాలా, చెరు వులు, కుంటల్లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేసి అపార్ట్‌మెం ట్‌లు, పెద్ద పెద్ద విల్లాస్‌లు నిర్మించారని, దీంతో హైదరా బాద్‌లో వర్షాలు కురిసినప్పు డల్లా ఇళ్లు, నాలాలు నిండి జలదిగ్బంధమవుతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని గుర్తు చేశారు. హైడ్రా అందరికి వర్తిం చాలని , పేద ప్రజల ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకుంటే వారికి ప్రత్యామ్నాయంగా చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గౌతం గోవర్ధన్, బాలసాని లెనిన్, కోయ్యాడ సృజన్‌కుమార్, మునీర్, సమ్మయ్య, అరెపల్లి మానస్‌కు మార్, చంద్రగిరి ఉదయ్‌కుమార్, కల్లెపల్లి నవీన్‌లతో పా టు పలువురు ఉన్నారు.

డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు



డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు చూపుతున్న పోలీసులు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబరు 13: డాక్టర్, నర్సు నిర్లక్ష్యంగా వైద్యం అందించిన కారణంగానే తన కూతురు చనిపోయిందనే కోపంతో డాక్టర్ కొక్కుల రాజేష్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచిన వ్యక్తిని పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మన్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఎండీ ఖదీర్ హుస్సేన్ పండ్ల వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాడు. అతడి చిన్న కూతురు 7 నెలల అబిహ నంజు అనారోగ్యానికి గురి కావడంతో ఈనెల 8వ తేదీన పట్టణంలో గల సిద్ధార్థ హాస్పిటల్ చేర్పించాడు. 10వ తేదీన డాక్టర్ డిశ్చార్జి చేయడంతో ఇంటికి వెళ్లారు. 12వ తేదీన ఉదయం పాపకు ఇంజక్షన్ ఇప్పించేందుకు రాగా, డాక్టర్, నర్సు ఇద్దరు కలిసి ఇంజెక్షన్ ఇచ్చారు. ఆ వెంటనే అబిహ నంజు ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు కరీంనగర్‌లోని స్పర్శ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం 3:30 గంటలకు పాప మరణించింది. డాక్టర్, నర్సు నిర్లక్ష్యం కారణంగానే ఖదీర్ డాక్టర్‌పై కత్తితో దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. ఖదీర్‌పై సెక్షన్ 109(1), 329(1), 324(5) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ అండ్ సెక్షన్ 8(2) కింద అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

దొంగతనం కేసులో ఒకరి రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: రెండు రోజుల కిందట ఇంటి యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి వేరే గ్రామానికి వెళ్లడంతో పని మనిషి దొంగ బుద్ధి చూపాడు. సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభర ణాన్ని ఎత్తుకెళ్లాడు. దొంగను పోలీసులు 24 గంటల్లో పట్టుకొని రిమాండ్ తరలించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయంలో రూరల్ సీఐ శ్రీనివా స్‌గౌడ్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధి లోని గంభీరావుపేట మండలం నర్మాలలోని పురం గోవర్ధన్‌రావు ఇంటిలో ఈ నెల 12న చోరీ జరిగింది. ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలోని పోలీ సులు రంగంలోకి దిగి ఇంటిలోని బీరువా, చుట్టు పక్కల పరిశీలించారు. పని మనిషిపై అనుమానం రావడంతో అదే గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సింలును అదుపులోకి తీసుకుని విచారించారు. బంగారు ఆభరణాన్ని దొంగిలించానని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి 66 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు. పని మనిషి కర్రోళ్ల నర్సిం లును అరెస్ట్ చేశారు. దొంగతనం కేసును 24 గంటల్లో ఛేదించిన ఎస్ఐ రామ్మోహన్, సిబ్బందిని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.

70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

మల్యాల, సెప్టెంబరు 13: అక్రమంగా నిల్వ ఉంచిన 70 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను అధికారులు పట్టుకున్నారు. దిగువ కొండగట్టులో పెద్దమ్మవాళ్ల కాలనీలో బియ్యం పట్టుకొని సివిల్‌సప్లై గోదాంకు తరలించారు. దాడిలో సివిల్‌సప్లై డీటీ శ్రీనివాస్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఎస్సై నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో మాజీ సర్పంచ్ మృతి



మమత(ఫైల్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 13: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ తాజామాజీ సర్పంచ్ అంకం మమత(35) శుక్రవారం జ్వరంతో మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మమత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుతోంది. కుటుంబ సభ్యులు ఆమెను జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను కరీంగనర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్ర వారం మృతి చెందింది. 2019-2024 వరకు జాబితా పూర్ సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందిం చారు. అతి పిన్న వయస్సులో జ్వరంతో జాబి తాపూర్ మాజీ సర్పంచ్ మమత మృతిచెందడం చాలా బాధకరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మమత కుటుంబసభ్యులను ఎమ్మెల్యేతో పాటు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత వేర్వేరుగా పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



రాజు(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండ లం కోరుట్లపేట శివారులో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గంభీరావు పేట మండలం నర్మాలకు చెందిన దానబోయిన రా జు (45) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎల్లారె డ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన హనుమ పెద్ద పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. రాజు తన ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి కోరుట్లపేట మీదుగా గొల్లపల్లి వైపునకు వస్తున్నాడు. కోరుట్ల పేట వాసి పెద్దపోచయ్య తన బైక్‌పై పొలం వద్దకు వెళ్లి వస్తున్నాడు. రెండు వాహనాలు ఎదురెదురుగా అతి వేగంగా ఢీకొన్నాయి. రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపిన పోచయ్యను 108 వాహనంలో మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించా రు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

సైదాపూర్, సెప్టెంబరు 13: సైదాపూర్ మండలంలోని సోమారం చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మయ్య ఉద్యోగరీత్యా బైక్‌పై మరో ఉపాధ్యా యుడితో కలిసి మొలంగూర్ నుంచి ఆకునూర్ పాఠశాలకు వస్తున్నాడు. ఆర్టీసీ బస్సు సైదాపూర్ నుంచి సోమారం మోడల్ స్కూల్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో సోమారం క్రాసింగ్ వద్ద బస్సు, బైక్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. సమ్మయ్యకు తీవ్రగాయాలు కాగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమ్మయ్య ఆకునూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్నాడు.

ఒకరి రిమాండ్

ఇల్లంతకుంట, సెప్టెంబరు 13: మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బండారి శంకరయ్య ఇంట్లో నుంచి విలువైన పత్రాలు ఎత్తుకెళ్లిన బండారి పర్శరాములును రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. చంద్రయ్య ఇంటికి తాళం వేసి కరీంనగర్ వెళ్లాడు. శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగటగొట్టి ఉంది. బంగారు, వెండి వస్తువులతోపాటు భూమిపత్రాలు, ఇతర డాక్యు మెంట్స్ చోరీకి గురయ్యాయి. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు, విచారణ చేపట్టగా పొత్తూరు వంతెన సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అదే గ్రామానికి చెందిన పర్శరాములును అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. కొంతకాలంగా ఇద్దరి మధ్య భూవివాదం కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రైం వార్తలు

గిరిజన పాఠశాల పీఈటీపై కేసు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 13: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పీఈ టీ జ్యోత్స్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు, శారీరకంగా హింసించినందుకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పీఈటీని విధు ల్లో నుంచి తొలగించారని తెలిపారు.

ఉపాధ్యాయులపై కేసు నమోదు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపెల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పాఠశాలలో చదువుకుంటున్న బాలికలపై ఇద్దరు ఉపాధ్యాయులు సదానందం, అబ్దుల్ ఖాద్రి అసభ్యంగా ప్రవర్తించారంటూ వారి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో జరిమానా

వేములవాడ, సెప్టెంబరు 13: చర్చి ఫాదర్‌పై హత్యాయత్నం కేసులో 18 మందికి న్యాయస్థానం జరిమానా విధించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015లో వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ సమీపంలో చర్చి ఫాదర్ తిమోతిని తొల గించి బ్రదర్ సువర్ణపాల్‌ను ఫాదర్‌గా నియమించిన సందర్భంలో ఫాదర్ తిమోతి మరో 17 మందితో చర్చిలోకి ప్రవేశించి ఫాదర్ సువర్ణపాల్ పై హత్యాయత్నం చేసినట్లు కేసు నమోదైంది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

విద్యుత్ మోటార్ల వైర్ల దొంగతనం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామ శివారులోని మానేరు పరివాహక ప్రాంత రైతుల విద్యుత్ మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ఎత్తుకెళ్లినట్లు ఆ గ్రామ రైతులు తెలిపారు. శుక్రవారం వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి చూడగా సుమారు 20 మంది రైతుల స్టార్టర్ నుండి విద్యుత్ మోటార్ వచ్చే కాపర్ వైర్‌ను దొంగిలించినట్లు పేర్కొన్నారు. సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగినట్లు రైతులు సలీం లక్కాకుల రమే ష్, బొజ్జం రాజయ్య, లక్కాకుల సదయ్య, తోట రవి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఉపాధ్యాయులపై ఇన్‌చార్జి డీఈవో విచారణ



విచారణ జరుపుతున్న ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపల్లి గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఆ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలను వేధించడంపై ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు శుక్రవారం విచా రణ చేపట్టారు. తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికల పట్ల ఇద్దరు ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించిన విషయం విదితమే. అసభ్య ప్రవర్తన పట్ల బాలికల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనపై స్పందించిన ఇన్‌చార్జి డీఈవో తారుపల్లి ఉన్నత పాఠశాలల పాఠశాలలోని ఉపాధ్యాయులను, విద్యార్థులను వేరువేరుగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులపై విచారణ అనంతరం నివేదిక తయారు చేసి సంబంధితపై అధికారులకు ఈ నివేదికను అంద జేయనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ముత్తారం : మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోడ్డ బాలాజీ అధ్వర్యంలో ఆయుష్ శాఖ హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ అరుణ, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ జ్యోష్ణ, విద్యాసాగర్, నిర్మల ఫార్మసిస్ట్, కృష్ణమూర్తి, ఎస్‌సియస్, ఆశలు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు

మంథని : పీఆర్‌టీయూ మంథని మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లావూడియా రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా మామిడిపెల్లి నర్సింగరావు, సహ మహిళా అధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షులు రాము, వసీమా, కార్యదర్శులుగా పుష్పలత, స్రవంతి, జిల్ల ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి, జిల్లా సహ అధ్యక్షుడిగా కోట లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా మండలంలోని కనుకుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బీసీసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్ 50 కిలోల బియ్యం ను వితరణ చేశారు. గుర్రం శివ, ఇళ్లందుల శ్రీనివాస్, వడ్లకొండ శశివర్ధన్, బోగ శ్రీకాంత్, బోగ సాయి, మద్దెల సతీష్, ఇల్లందుల అశోక్, తాండ్ర కిరన్ పాల్గొన్నారు.

ఓదెల : మండల కేంద్రంలో శుక్రవారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. బండ నిఖిల్, మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్ల స్వామి, బుద్దె కుమారస్వామి, పోలోజు రమేష్, పిట్టల శివ, బీరం రవి, మార్క రమేష్, బుద్దె రవి, తదితరులు పాల్గొన్నారు.

ఓదెల : మండలంలోని మడకలో పశువైద్యశాల భవనాన్ని త్వరగా నిర్మించాలని మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ, ఇక్కడున్న భవనం పూర్తిగా శిథిలమైందని, దీన్ని చూసిన సిబ్బంది భయాందోళనకు గురై ఎవరు విధులకు హాజరుకావడంలేదని తెలిపారు. అలాగే కొత్త భవనం నిర్మాణం అయ్యే వరకు పశు వైద్య సిబ్బందికి వసతి కల్పించి పశువులకు వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రామగిరి : తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మోల్మ్యామూరిశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఈనెల 17 చరిత్రను కాలరాసిందని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

రామగిరి : మండల మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షుడిగా చీటి సందీప్ నియమాకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షుడు బండి సంజీవ్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, నాయకులు చిట్టంపల్లి అనిల్, మంతెన చంటి, షైదం సందీప్, రాజ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతన్న బియాని శివాని తండ్రి ఇటీవల మృతిచెందగా శుక్రవారం కళాశాల సిబ్బంది, విద్యార్థులు కుటుంబానికి రూ.20వేల ఆర్థికసహాయం అందజేశారు.

కమాన్‌పూర్ : మండలంలోని గుండారం రిజర్వాయర్‌లో గణేష్ నిమజ్జనం చేసే ప్రదేశాన్ని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి, తహసీల్దార్ వాసంతి, ఎస్ఐ కొట్టే ప్రసాద్, ఎంపీడీవో లలిత, ఎంపీవో కాట భాస్కర్‌లతో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. ఆకుల ఓదెలు, రాచకొండ చంద్ర మౌళిలు ఉన్నారు.

పెద్దపల్లిటౌన్ : పెద్దపల్లి మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, మజహర్ ఖాస్మీలతో కలిసి ప్రారంభించారు. అతీఖుర్రహమాన్, అబ్దుర్రహమాన్, పెద్దపల్లి మ్యాక్స్ అధ్యక్షుడు ఎస్ డబ్ల్యూ అయాజ్, సాయిద్ అహ్మద్, జమీర్, పాల్గొన్నారు.

రామగిరి : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సవరణ పత్రాలను ఎంపీడీవో శైలజారాణి ఆవిష్కరించారు. మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి : రానున్న గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి గ్రామ ప్రజల సమక్షంలో ఓటరు లిస్టులను ప్రదర్శించారు. మండల పంచాయతీ అధికారి అనిల్‌రెడ్డి, ఏపీఓ సాయినాథ్, పంచాయతీ కార్యదర్శులు విజయ ఆజ్మీరా పాల్గొన్నారు.

పాలకుర్తి : మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో పొల్సాని శశికళ, సిబ్బంది ఓటరు జాబితాను ప్రదర్శించారు. గ్రామ పంచాయతీ 2 సాధారణ ఎన్నికల-2024 భగంగా అన్ని గ్రామపంచాయతీ ఫొటో ఓటరు జాబితాలు ప్రచురించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీవో సుదర్శన్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్ : సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్న అనే దళిత మహిళపై దాడి చేసి దూషించిన కేసులో మడ్డి ఎల్లయ్య అరెస్ట్ అందరికి గుణపాఠం కావాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు



ఓదెలలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్మారంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, సెప్టెంబరు 13: ఎమ్మెల్యే కౌశికరెడ్డి ఇంటిపై అరికపుడి గాంధీ దాడిని ఖండిస్తూ శుక్రవారం గోదావరి బ్రిడ్జిపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నేతృత్వంలో ఈ రాస్తారోకో జరిగింది. పోలీసులు చందర్, ఇతర నాయకులను అరెస్టు చేసి మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వ్యక్తిగత పూచికత్తుపై వదిలేశారు. ఈ రాస్తారోకోలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, కృష్ణవేణి, గాదం విజయ, గుంపు లక్ష్మి, సంధ్యారెడ్డి, స్వప్న, తిరుమల, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రావణ్, బొబ్బిలి సతీష్ పాల్గొన్నారు.

ధర్మారం :బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులు రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు కొత్త మోహన్, కూరపాటి శ్రీనివాస్, వంశీకృష్ణ, ఆవుల శ్రీనివాస్ ఉన్నారు.

ఓదెల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా పొత్కపల్లి పోలీసులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డిని, కనికిరెడ్డి సతీష్,మ్యాడగోని శ్రీకాంత్, చింతం మొగిలి, భోగే సదానందం, గడ్డం శ్యామ్, వెంకటేష్‌లను అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై అశోక్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడు పోలోజు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుద్ధ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి : మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను జూలపల్లి ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మేర శ్రీనివాస్, అంకూస్, సతీష్, మద్దెల నరేష్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : ముందస్తు చర్యగా పోలీసులు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులను తీసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, నాయకులు నిదానపురం దేవయ్య, నూనేటి కుమార్ యాదవ్, కూకట్ల నవీన్ యాదవ్, సారంగపాణి, ధర్మల రవి, మాదాసు చందు, శ్రీనివాస్, గూడెపు కిరణ్ ఉన్నారు.

కోల్‌సిటీ : బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఆందోళనకు వెళతారనే అనుమానంతో పోలీసులు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ముందస్తు అరెస్టులు చేశారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, అడ్డాల గట్టయ్య, నాయకులు జేవీ రాజు, దొమ్మేటి వాసు, రాకం దామోదర్, పర్లపల్లి రవి, నీలారపు రవి, పాలడుగు కనకయ్య తదితరులను అరెస్టు చేశారు. రాజీవ్ రహదారిపై సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ జరిపారు. బస్టాండ్‌లో బస్సుల్లో తనిఖీ చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ : యైటింక్లయిన్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం గోదావరిఖని టూటౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడ సదానందం, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పులి రాకేష్, సమన్వయ కమిటీ సభ్యుడు దాసరి బాలరాజు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 13: నిర్మల్ జిల్లాలో ఈ నెల 14వ తేది నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ బాలుర మైనార్టీ వెల్ఫేర్ పాఠశాల రామగుండం-1 విద్యార్థులు ఎండి షాహిద్‌పాషా, ఎండి సల్మాన్, ఐ.శ్యాంపాల్, జె.సంకీర్త్‌రావు, ఆశిష్‌సాయి, ఆర్.అజయ్, సంతోషలు ఎంపికయ్యారు.ఇటీవల జరిగిన జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనపర్చి జిల్లా బేస్‌బాల్ జట్టు తరుపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల ప్రిన్సిపల్ జి.శ్రీధర్, ఫీజికల్ డైరెక్టర్ బి.సురేష్, పాఠశాల కోఆర్డినేటర్ ఎన్.రమేష్ అభినందించారు.

పాలకుర్తి : జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంటు ఎండి ఇస్మాయిల్ తెలిపారు. పోటీలకు కె రాంచందర్, ఏ సిద్ధార్థలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కోచ్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



అప్పన్నపేటలో మహిళల పూజలు



సుల్తానాబాద్ గాంధీనగర్‌లో కుంకుమ పూజలు

ఘనంగా కుంకుమ పూజలు, అన్నదానాలు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13 : మండలంలోని పెద్దబొంకూరు, అప్పన్నపేటల్లో గణపతి మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటి చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్,కారుపాకల జంపయ్య, సీపెల్లి శ్రీనివాస్, మిట్టపల్లి కనుకయ్య, కలవేన రవి, కల్వల తిరుపతి గౌడ్, పిల్లల మల్లి అశోక్, కృష్ణమాచారి, రాజు, సత్యనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఓదెల : గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం కొలనూర్‌తో పాటు పలు గ్రామాల్లో భక్తులు కుంకుమార్చనలు నిర్వహించారు. ఓదెల, మడక కొమిర, నాంసానిపల్లి తదితర గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు.

ఎలిగేడు : మండలంలోని అంబేద్కర్‌నగర్ నర్సాపూర్‌లో శుక్రవారం మహిళలు సాముహికంగా కుంకుమపూజ నిర్వహించారు. సుల్తాన్‌పూర్ బీసీకాలనీ రేగులగడ్డ, ఎస్సీ కాలనీలోని వినాయక మండపాలను శుక్రవారం మాజీ ఎంపీపీ దంపతులు తానిపర్తి స్రవంతిమోహన్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

మంథని : స్థానిక శ్రీవాసవీ కన్యాక పరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన శ్రీగణపతి స్వామివారికి భక్తులు లక్ష ఉండ్రాళ్ళను, లక్ష గరక, లక్ష వస్త్రాన్ని శుక్రవారం వైభవంగా సమర్పించారు. ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశారు.

కాల్వశ్రీరాంపూర్ : మండలంలో ఘనంగా గణపతి పూజలు జరుగుతున్నాయి. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్‌పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, మాదాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ సుల్తానాబాద్ గాంధీనగర్, గణేష్ నగర్ కాలనీ, శివాలయం, వైశ్యభవన్, శాస్త్రీనగర్ తదితర మండపాల్లో కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పెద్దపల్లి కల్చరల్ : గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఆయా మండపాల వద్ద కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెనుగువాడ గడ్డి వినాయకుని వద్ద, వైశ్యభవన్‌లోని వినాయకుని వద్ద, అమర్‌నగర్ చౌరస్తాలోని గణేష్ మండపం వద్ద, బృందావన్ కాలనీ, హనుమాన్‌నగర్‌లో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు.



సుల్తాన్‌పూర్‌లో పూజలు చేస్తున్న ఎంపీపీ దంపతులు



కాల్వశ్రీరాంపూర్‌లో..



బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌వోటూ జీఎం

రామగిరి, సెప్టెంబరు 13: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ రాణి రుద్రమాదేవి క్రీడాప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం పీపుల్స్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ అధ్వర్యంలో శుక్రవారం రీజినల్ స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఎస్‌వో టూ జీఎం రఘుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సంఘం ప్రతినిధి శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి సునీల్‌ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్సా శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్జీ-2 డీజీఎం బదిలీ

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 13: సింగరేణి రామగుండం డివిజన్-2 డీజీఎం పర్సనల్ జీ.రాజేంద్రప్రసాద్ బదిలీఅయ్యారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీచేసింది. రాజేంద్రప్రసాద్‌ను కార్పొరేట్ వెల్ఫేర్ విభాగానికి బదిలీ చేసినట్లు ఆ సర్క్యులర్ పేర్కొంది.

అడిషనల్ సీఎంవోగా కిరణ్ రాజ్‌కుమార్

గోదావరిఖని, సెప్టెంబరు 13: గోదావరిఖని సింగరేణి మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కిరణ్ రాజ్‌కుమార్‌ను అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కిరణ్ రాజ్‌కుమార్‌కు అడిషనల్ చీఫ్‌మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించడం పట్ల కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ ముస్తాఫా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ అభినందించారు.

భద్రతా నియమాలను పాటించాలి : డీడీఎంఎస్



సమావేశంలో మాట్లాడుతున్న డీడీఎంఎస్ రాజీవ్ ఓంప్రకాశ్‌వర్మ

రామగిరి,సెప్టెంబరు 13: భద్రతా నియమాలు పాటిస్తూ పనులు చేపట్టాలని డీడీఎంఎస్ రాజీవ్ ఓం ప్రకాశ్‌వర్మ అన్నారు. శుక్రవారం సింగరేణి సంస్థ ఏపీఏ డివిజన్ పరిధిలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఆయన పర్యటించారు. పని స్థలాలను పరిశీలించారు. అనంతరం వివిధ గనుల విద్యుత్ అధికారులతో భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యుత్ భద్రతపై నిబంధనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఏరియా సేఫ్టీ జీఎం గుప్త, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి నాగేశ్వర్‌రావు, మేనేజర్ రాధాకృష్ణ, అధికారులు చింతల శ్రీనివాస్, రఘుపతి, సత్యనారయణ, యాదయ్య, రాజశేఖర్, వెంకటరమణ, వివిధ విభాగాల సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

అప్రెంటీస్‌షిప్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

గోదావరిఖని, సెప్టెంబరు 13: ఐటీఐ పూర్తి చేసిన యువతీ యువకులు సింగరేణిలోని 11డివిజన్లలో అప్రెంటీస్‌షిప్ చేసేందుకు సింగరేణిలో డివిజన్ల వారీగా దరఖాస్తులు చేసుకోవాలని ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస యువతీయువకులు అప్రెంటీస్‌షిప్ శిక్షణ పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు. 2024-25 సంవత్సరానికి వివిధ ట్రేడ్‌ల ఐటీఐ(ఎన్‌సీవీటీ) అభ్యర్థులకు మినిస్ట్రి ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యుయర్‌షిప్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యుయర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ వెబ్ పోర్టల్‌లో అభ్యర్థులు తమ వివరాలు పొందుపర్చాలని జీఎం కోరారు. అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్న తరువాత మాత్రమే సింగరేణి వెబ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని జీఎం సూచించారు. సింగరేణి వెబ్ పోర్టల్ ఈనెల 7వ తేది నుంచి 23వ తేది వరకు అందుబాటులో ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 9నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం కోరారు.

సీఎంపీఎఫ్ చిట్టీలు అందజేసిన జీఎం

గోదావరిఖని, సెప్టెంబరు 13: సీఎంపీఎఫ్ కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ జమ వివరాల చిట్టీలను శుక్రవారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్ కుమార్ కార్మికులకు అందజేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఎంపీఎఫ్ చిట్టీలను కార్మికులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంపీఎఫ్ చిట్టీలు అందజేసేందుకు కృషి చేసిన పర్సనల్ విభాగం అధికారులను అభినందించారు. సీఎంపీఎఫ్ నిధి ప్రతి ఉద్యోగికి అతి ముఖ్యమైనదని, పదవీ విరమణ తరువాత ఈ నిధి వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జీఎం లలిత్‌కుమార్ అన్నారు. పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పెండింగ్ కేసులను వేగవంతం చేయడంలో ఆ విభాగం కృషి చేస్తూ ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జీఎం వారికి సూచించారు. ఆర్జీ-1 ఏరియా ఉద్యోగులు వారి సీఎంపీఎఫ్ జమ వివరాల చిట్టీలను గనులు, డిపార్ట్‌మెంట్లలో సంక్షేమాధికారులతో సంప్రదించి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కే స్వామి, బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అధికారి రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పీఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీఏలను విడుదల చేయాలని తపస్ జిల్లా శాఖ అధ్యక్షులు ముస్కుల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవపూర్, అప్పన్నపేట గ్రామాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో తపస్ మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునీల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎలగం కనుకయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీఏలను విడుదల చేసి పెండింగ్ బిల్లులు ఏకకాలంలో చెల్లించాలన్నారు. మండల శాఖ అధ్యక్షుడు అనిల్ ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సతీష్‌బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఐలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

మంథని, సెప్టెంబర్ 13: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను విద్యార్థులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలు, డాన్స్‌తోపాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్, లెక్చరర్లు రావుల తిరుమల్, బొల్లవరం శ్రీధర్‌రావు, ఝాన్సీ, శశాంక్, తిరుపతి, శ్రీదేవీ, నగేష్, ఎల్ఆర్‌ఏ రెడ్డి, కొమురయ్య, మానస, దీపరాని, రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోలియం ఉత్పత్తులతో పర్యావరణంపై ప్రభావం

కోల్‌సిటీటౌన్, సెప్టెంబర్ 13: శిలాజ ఇంధనాలు, బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల వినియోగంతో పర్యావరణం, మానవ సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పర్యావరణ పరిరక్షణ సంస్థ వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని స్నేహసాహితీ గ్రంథాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పర్యావరణ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర ఉత్పత్తులు మానవ మనుగడకు ప్రమాదంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ విధ్వంసం వల్ల నష్టపోయేది సామాన్య మధ్య తరగతి ప్రజలేనని తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. స్నేహసాహితీ గ్రంథాలయం అధ్యక్షులు, కవి ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమామహేశ్వరరావు, కేవి ప్రతాప్, సత్యనారాయణ, రవి, వేముల అశోక్, జేవి రాజు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీడీవో, వైద్యాధికారి

ముత్తారం, సెప్టెంబరు 13:: బాలింతలు, గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ పుష్పలత అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు ముత్తారం మండల ఎంపీడీవో ఎం సురేష్, ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించారు. నాణ్యమైన పోషకాహారాన్ని చిన్నారులకు,బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అందించాలని పోషణ లోపం ఏ ఊరిలోనూ కనిపించకూడదని సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలలో అవగాహన పెంపొందించాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, ఎండ్లు, పప్పు ధాన్యాలు,గుడ్లు,బాలామృతం,మురుకులు వంటి వాటితో తయారుచేసిన అలంకరణలు అందరిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అంగన్వాడి సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి ఆయా లు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు

ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉంటేనే అభివృద్ధి

సుల్తానాబాద్, సెప్టెంబరు 13: ఆర్యవైశ్యులందరూ ఐక్యతతో ఉంటేనే అభివృద్ధి సాధించుకోవచ్చని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు నగునూరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాలను ఘనంగా సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి , అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తొడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా బాదం వాణి, ప్రధాన కార్యదర్శిగా కొమురవెల్లి చంద్రకళ, క్యాషియర్‌గా రామిడి లత , పట్టణ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా నాగమల్ల ప్రశాంత్ , అధ్యక్షుడిగా మాదురి సందీప్, సెక్రెటరీ చకిలం సురేష్ కుమార్, కోశాధికారిగా చిట్టి మల్ల వినయ్ కుమార్ తోపాటు కార్యవర్గాలను ఎన్నుకున్నారు. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నలమచు ప్రభాకర్, కోలేటి రమేష్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మాదురి ప్రసాద్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనా రాయణ, ముఖ్య సలహాదారులు పల్లకిషన్, గుండా నారాయణ, ముస్త్యాల కిషన్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 13: కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య సూచించారు. శుక్రవారం ప్రపంచ ఓజోన్ పొర దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌతమినగర్‌లోని ప్రజాపాఠశాలలో విద్యార్థులకు నిర్వహించి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు కాలుష్యం పెరిగిపోయి ఓజోన్ పొరకు ముప్పు వాటిల్లుతుందని, కాలుష్య నివారణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మంజులరెడ్డి, రజిత, ప్రినిపాల్ రేణుక, వెంకటేష్, ప్రశాంత్, శ్రీలేఖ, ఉషారాణి, సుమన్, అలేఖ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే నిర్ణయంతో అభివృద్ధి పనుల్లో జాప్యం'

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 13: మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 25 కోట్ల రూపాయల నిధుల పనులను సకాలంలో పూర్తిచేయించడంలో స్థానిక ఎమ్మెల్యే నిర్ణయంతో జాప్యం జరిగినట్లు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, సయ్యద్ మొబినొద్దీన్, పెంచాల శ్రీధర్, బెక్కమ్ ప్రశాంత్‌లు ఆరోపించారు. స్థానిక ఎంబి గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చొరవతో గత మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు పెద్దపల్లి పట్టణానికి 25 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. వాటితో వార్డుల్లో వివిధ మౌలిక వసతుల కల్పనకు మున్సిపల్ పాలకవర్గ తీర్మానంతో నిర్ణయించి టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో ఆ పనులనే మోడిఫికేషన్ పేరుతో శనివారం పెద్దపల్లికి వస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తిరిగి ఈ పనులకు శంకుస్థాపన చేయించడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో ఈరబోయిన శ్రీనివాస్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేష్ బాబు, రెవెల్లీ స్వామి ఫహీం, చంద్రమౌళి, ఖదీర్ ఖాన్, వునుకొండ సునీల్, వడ్డేపల్లి తిరుపతి, వెన్నం రవీందర్, నెత్తిట్ల సతీష్ యాదవ్, ఖైద శ్రీనివాస్, గొట్టెముక్కుల శ్రీనివాస్, సంటి శ్రీనివాస, ఖాదర్, మాధారపు వేణు గోపాల్ రావు, కమటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 13: విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ శంకర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రైనీ విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనింగ్‌కు వచ్చేవిద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ, టెక్నీషియన్ శ్రీను, కౌన్సిలర్ రాజన్న పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటా సభ్యత్వ నమోదు

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 13: బీజేపీ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీనగర్ మండలంలోని 40వ డివిజన్‌లో ఇంటింటా తిరుగుతూ మొబైల్ ఫోన్ ద్వారా సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షులు కోడూరి రమేష్, మహేష్, సంగీత, శశిరేఖ, రామలక్ష్మి, శకుంతల, హసీనబేగం పాల్గొన్నారు.